# గున్నమామిడి కొమ్మ

*వారణాసి ప్రసాద్*

గున్నమామిడి కొమ్మ
గుబురుటాకుల నుండి
సన్నగా వినిపించు సంగీతమది యేమో?
సందేశమది యేమో?

మావి పూవులు తిన్న మత్తకోకిలమొకటి
మైమరచి పాడేటి మధుర గీతంబేమో! ||గున్న||

నీలిమబ్బులగాంచి నెమలి పించము విప్పి
నయగారమునచేయు నటనంబదియేమో?
నాట్యంబది యేమో!

ప్రియమారదరిజేర్చు ప్రియుని కౌగిటనున్న
ప్రియురాలు చూపేటి ప్రేమాతిశయమేమో! ||గున్న||

పున్నమీ చంద్రుని పొడగన్న కడలిలో
పొంగి పొరలేదివ్య శృంగారమది యేమో!
సౌందర్యమది యేమో!

అనురాగమొలికించు ఆత్మీయులనుగూర్చు
అనురాగమొలికించు ఆత్మీయులనుజేర్చు
అనుపమానంబైన అనుభవంబదియేమో!
ఆకర్షణదియేమో! ||గున్న||

Post your comments on this article